# రాష్ట్రస్థాయి ఇన్విటేషన్ కబడ్డీ టోర్నమెంట్‌ను ప్రారంభించిన అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు...

### క్రీడా స్ఫూర్తిని చాటాలి.. సాధనతో ఏదైనా సాధించవచ్చు.. అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్..





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 11**

మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంలో క్రీడలు పాత్ర క్రీడా పోటీలలో గెలుపు ఓటములు సహజం.. కాకి రమేష్. సంక్రాంతి పండగ సందర్భంగా బాపట్ల మాజీ కబాడీ క్రీడాకారుల ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నమెంట్ ను శనివారం బాపట్ల పట్టణ మునిసిపల్ హై స్కూల్ నందు కబడ్డీ పోటీలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విన్నకోట సురేష్ కబాడీ ప్లేయర్లను పరిచయం చేసుకున్నారు. విద్యార్థులు విద్యాపరంగా క్రీడా పరంగా రాణించాలని జిల్లాకు రాష్ట్రానికి దేశానికి తమ సేవలను అందించాలని విన్నకోట సురేష్ పిలుపునిచ్చారు. పోటీల సమయంలో ఎదురయ్యే ఎదురుదెబ్బలు నిరుత్సాహానికి గురి కాకూడదని, ప్రతి ఓటమి భవిష్యత్తు విజయానికే అవకాశం గా నిలుస్తుందని క్రీడల్లో పాల్గొనే వారికి భరోసా ఇచ్చారు. నైపుణ్యం కలిగిన క్రీడాకారులు వారి స్థానిక ప్రాంతాలకు మించి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు... ఇంకో ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకి రమేష్ మాట్లాడుతూ క్రీడలు శారీరిక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని చిన్నతనం నుంచి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని క్రీడ పోటీల్లో ప్రతి ఒక్కరు గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధనే ముఖ్యమని తెలిపారు.. అనంతరం బాపట్ల మునిసిపల్ హై స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ ఎన్సిసి ఆఫీసర్ కత్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ పోటీలు రెండు రోజులు జరుగుతాయని అందులో భాగంగా ఆరు జిల్లాల నుంచి కబాడీ ప్లేయర్లను పిలవడం జరిగిందని తెలిపారు... గెలుపొందిన వారికి ఆరు బహుమతులు గా కేటాయించడం జరిగిందని అన్నారు.. మొదటి బహుమతి 15, 116, వడ్డూరి వెంకటేష్, ద్వితీయ బహుమతి కొటికలపూడి రమేష్ 12116, తృతీయ బహుమతి కాకి రమేష్ 10,116లు , నాలుగవ బహుమతి శరత్ కుమార్ 7116లు, ఐదవ బహుమతి కోళ్లపూడి ఉపేంద్ర గుప్తా 5116, ఆరవ బహుమతి తిరుమల శెట్టి సుబ్బారావు 4116, ఈ టోర్నమెంటుకు ప్రత్యేక దాతలు, జక్క శ్రీనివాసరావు, శ్రీను, గోపాలం లక్ష్మీనారాయణ, రాష్ట్రస్థాయి టోర్నమెంట్ కు రెండు రోజులు జరుగు క్రీడాకారులకు భోజన వసతి కల్పించిన అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ ను ఎన్సిసి మాస్టర్ కత్తి శ్రీనివాసరావు, తిరుమల శెట్టి సాంబు, ప్రత్యేకంగా అభినందించారు.. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ట్రెజరర్ కబాడీ సెక్రెటరీ ఉమ్మడి గుంటూరు జిల్లా ఎం సుబ్బరాజు, ఉమ్మారెడ్డి వెంకట రామారావు, మధు, వసంతరావు, జనసేన నాయకులు కారుమూరి ఆంజనేష్, మాజీ కబాడీ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# ఉల్లాసంగా.., ఉత్సాహంగా.. వి.ఆర్.ఎస్ అండ్ వై.ఆర్.ఎన్.లో సంక్రాంతి సంబరాలు



**చీరాల, జనవరి 11,పెన్ పవర్**

యలమంచిలి గ్రూప్ ఆఫ్ డెవలప్మెంట్ ఫౌండేషన్ చే నడుపబడుచున్న,వి.ఆర్.ఎస్. అండ్ వై.ఆర్.ఎన్ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలల్లో, అత్యంత ఘ నంగా, కనుల పండువగా, ఉ ల్లాసంగా.., ఉత్సాహంగా..., సంక్రాంతి సంబరాలు జరిగా యి. సంక్రాంతి సంబరాలలో భా గంగా, కళాశాల అకడమిక్ డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ డాక్ట ర్. పొగడదండ రవికుమార్, స్టూడెంట్ వెల్ఫేర్ జనరల్ మేనేజర్ పట్టాభి దానయ్యా లు, సంక్రాంతి పండుగ విశిష్టత ను వివరించారు. అధ్యాపక,అధ్యా పకేతర సిబ్బంది, విద్యార్థినీ, వి ద్యార్థులందరితో కలిసి, భోగి మంటలు, కోలాటంతో, సంక్రాం తి సంబరాలు ప్రారంభించారు. పిండివంటలు, కళాశాల ఆవర ణలో నిర్వహించిన, విద్యార్థి నులకు ముగ్గుల(రంగోలి)పోటీ లు, ఫుడ్ ఫెస్టివల్, పతంగులు (కైట్ ఫెస్టివల్)ఎగురవేయు పో టీలలో, విద్యార్థినీ,విద్యార్థులం దరూ, ఎంతో ఉత్సాహంగా పా ల్గొన్నారు. అధ్యాపక, అధ్యాప కేతర సిబ్బంది, విద్యార్థినీ, వి ద్యార్థులందరికి కుర్చీలాట (మ్యూజికల్ చైర్స్), తాడు లా గుడు(టగ్ ఆఫ్ వార్), ఉట్టి కొ ట్టుట, సాంప్రదాయ వస్త్రధా రణ (ట్రేడిషనల్ డ్రెస్ కాంపిటీ షన్), నృత్యము(డాన్స్), పాట ల పోటీలలో, ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలలో ప్రధ మ, ద్వితీయ,తృతీయ, బహు మతుల ప్రదానోత్సవ కార్యక్ర మం జరిగింది. కళాశాల అధ్యా పకులైన బులసలఉమాశంకర్, హరిదాసు వేషధారణ, సంబ రాలలో ప్రత్యేక ఆకర్షణగా నిలి చింది.కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో, సంబరాలకి విచ్చేసిన ప్రతీ ఒక్కరికి విందు భోజనాలు ఏర్పాటు చేశారు.

# కోడి కత్తులు స్వాధీనం.. ఇద్దరు అరెస్ట్...



**వేటపాలెం, పెన్ పవర్ , జనవరి 11**

కోడిపందాల నిరోధక చర్యల్లో భాగంగా వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లు శనివారం వేటపాలెం మండలంలోని కటారివారిపాలెంలో దాడులు నిర్వహించిన క్రమంలో పందెం కోళ్లకు కత్తులు కట్టే ఇద్దరు వ్యక్తులు పట్టుబడ్డారు. వారి వద్ద నుండి 20 కోడి కత్తులను,వెయ్యి రూపాయల నగదును స్వాధీన పరచుకున్నట్లు ఆయన తెలిపారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా మండలంలో ఎవరూ ఎలాంటి జూద కార్యకలాపాలు నిర్వహించరాదని, నిరంతరం దాడులు చేస్తామని ఎస్సై హెచ్చరించారు.

# సిసి రోడ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ

## కూటమి ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి

**పెన్ పవర బ్యూరో బాపట్ల జనవరి 11:**

కూటమి ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని బాపట్ల నియోజకవర్గ శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. శనివారం కర్లపాలెం మండలం పెదగొల్లపాలెం, పేరలి గ్రామాలల్లో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా నిర్మించిన సిమెంటు రోడ్లు ను, పశువుల షెడ్ ను ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మరియు కూటమి నాయకులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెలు అభివృద్ధి చెందేవిధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు గ్రామాలాభివృధికి తోడ్పాటు అందిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమములో పంచాయతీరాజ్ డి.ఈ. రాజన్న, ఎంపీ రమేష్ , ఎం.పి.డి.ఒ అద్దూరి శ్రీనివాసరావు,ఈ.ఒ.పి హ.ఆర్.డి.ఐ. శ్రీనివాసరావు, ఎం.ఆర్.ఓ సుందరమ్మ, మరియు సచివాలయం సిబ్బంది,ఎం.పి.పి.యారం వనజ, గ్రామ పార్టీ అధ్యక్షులు బోయిన వెంకటస్వామి,నక్కల వెంకటస్వామి, మద్దాల మునలయ్య, పమిడి రవి, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.









# సంతమాగులూరు మండలం వైసీపీ అధ్యక్షులుగా నాగేశ్వరావు

**పెన్ పవర్ , జనవరి 11, అద్దంకి**



నియోజకవర్గంలోని సంతమాగులూరు మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కుందుర్రు గ్రామానికి చెందిన ఊట్ల నాగేశ్వరరావు ఎంపికైనట్లుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటన లో తెలిపింది. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో సమన్వయంతో పని చేస్తా అని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అయన తెలిపారు. నాగేశ్వరావు మండల అధ్యక్షుడుఎన్నికైన సందర్భంగా మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు తదితరులు అభినందనలు తెలిపారు.

# వైసీపీ హయాంలో అంపశయ్యపై ప్రజారోగ్యం -మంత్రి గొట్టిపాటి రవి కుమార్

**పెన్ పవర్, జనవరి 11,అద్దంకి**

వైసిపి ప్రభుత్వం లో అనారోగ్యానికి గురైన వారికి సరైన వైద్యం అందక నాన్న అవస్థలకు గురయ్యారని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. శనివారం చిలకలూరిపేట లోని మంత్రి రవికుమార్ నివాసంలో నియోజకవర్గంలోని లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. 22 మందికి సంబంధించి వైద్య ఖర్చుల నిమిత్తం 43 లక్షల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ పేదలకు అండగా నిలబడుతోందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. కూటమి ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు. గత ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్యం అంపశయ్య మీద ఉండేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. అంతేగాకుండా అధికారంలోకి వచ్చిన నాటి నుంచి క్రమం తప్పకుండా అనారోగ్యానికి గురైన వారికి వైద్య ఖర్చుల నిమిత్తం లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్నట్లు గుర్తు చేశారు.








